సూర్య
17వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామారాజు జిల్లా
సోమవారం,15 జనవరి 2024 8పేజీలు

## ఘనంగా భోగి సంబరాలు..గోదాదేవి కల్యాణం





**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరంలో ఆదివారం భోగి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలో పలు దేవాలయాలు, సెంటర్లలో భోగి మంటలు వేసి ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధనుర్మాసం, దక్షిణాయణం, చివరిరోజు కావడంతో భోగి సందర్భంగా శ్రీ సీతాసమేత రాముల వారు, లక్ష్మణ స్వామివారు, హనుమపరివారంతోపల్లకి సేవలో పురజనులకు దర్శనమిచ్చారు. అలాగే రంపచోడ వరం నారాయణగిరిపై శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గోదాదేవి కళ్యాణం ఘనంగా ఆలయ అర్చకులు అద్దంకి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిపించారు. అలాగేఐ.పోలవరం వద్ద గోవిందగిరి క్షేత్రంలోను శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈధార్మికకార్యక్రమా లకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారని ధర్మ ప్రచార సేవా భక్త మండలి కో-ఆర్డినేటర్ నల్లమిల్లి వేంకట రామారెడ్డి తెలియచేసారు.

### 'కలిసికట్టు'గా భోగి మంటల

# సంబరాలు





- సంప్రదాయానికి జీవం పోసిన క్లీన్ అండ్ గ్రీన్ సొసైటీ
- ఆటపాటలతో, సాంప్రదాయ వస్త్రధారణతో సందడి
- భోగి వేడుకల్లో కుటుంబ సమేతంగా పాల్గొన్న సభ్యులు
- పూర్తిగా పల్లె వాతావరణంగా అలంకరణలు
- గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా వేడుక నిర్వహణ
- బొడా ఆనంద్ సలక్షణమైన ఆలోచనకు సై అన్నా సభ్యులు
- సంస్కృతిని కాపాడటమే పండుగల పరమార్థం.. ఎమ్మెల్యే ద్వారంపూడి

వీధివీధినా వెలిగే భోగి మంటల్లో ఎన్ని నులివెచ్చని జ్ఞాపకాలు దాగుంటాయో కదా... కర్రల వేట నుంచి భోగి రాత్రి జాగారం వరకు చేసిన పనులు,పోగు చేసిన అనుభూతులు గుండె గదిలో శాశ్వతంగా నిలిచిపోయి ఉంటాయి.కానీనేటితరంఅలాంటిజ్ఞాపకాలు మూటగట్టు కోవడంలో విఫలమవుతోంది..కృత్రిమరీతిలోపండుగలునిర్వహిస్తూ రెండు ఫొటోలు దిగి సోషల్ మీడియాలో పోస్టు చేయడానికి మాత్రమే పరిమితమవుతోంది.కలిసికట్టుగా పండుగ చేసుకో వడంలో ఉన్న ఆనందాన్ని ఆస్వాదించలేకపోతోంది. క్లీన్ అండ్ గ్రీన్ సొసైటీ మరియు ఆర్ఎంసి వాకర్స్ క్లబ్ సభ్యులు మళ్ళీ ఆనాటి సంప్రదాయానికి జీవం పోస్తున్నారు.పుంగనూరు గోవులు, గొబ్బెమ్మలు రంగురంగుల ముగ్గులు, గంగిరెద్దుల ఆటగాళ్ళ సందడి,చిలుకసహాయంతో జ్యోతిష్యుల జ్యోతిష్యాల మధ్య భోగి సంబరాలు ఘనంగా ఆదివారం నిర్వహించారు. సలక్షణమైన ఈభోగి సంబరాలు తిలకించిన వారంతా ఆనందంతో సై అంటున్నారు.

ఉమ్మడిగోదావరి జిల్లాల సూర్య బ్యూరో :

- మిగతా 2 లో..

### జగన్ ప్రజా వ్యతిరేక నిర్ణయాల ఉత్తర్వులు భోగి మంటల్లో

# దహనం




### జగన్ రెడ్డి కాలం చెల్లిన వస్తువు లాంటోడు - కొండబాబు

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఆంధ్ర రాష్ట్రానికి పట్టిన జగన్‌రెడ్డి కీడుతొలగిపోయిరాబోయే కాలంలో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి పథంలో వెలగాలని కాకినాడ సిటీ మాజీ శాసన సభ్యులు వనమాడి కొండబాబు తెలిపారు.తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించినభోగిసంకల్పం కార్యక్రమం లో భాగంగా జి.జి.హెచ్ ఎదుట జ్యోతిరావు పూలే విగ్రహం నందు నిర్వహించిన కార్యక్రమంలో వైసీపీ ప్రభుత్వంలో జగన్ రెడ్డి తీసుకువచ్చిన మోసపూరిత జి.ఒ పత్రాలను, అంగన్వాడీ కార్యకర్తలుపై ప్రవేశ పెట్టిన యస్మాపత్రాలను కాకినాడ సిటీ మాజీ శాసన సభ్యులు వనమాడికొండబాబు మరియు తెలుగు దేశం పార్టీ శ్రేణులు భోగి

- తరువాయి 2లో..

# 'బరి' తెగించారు





- జోరుగా కోడి పందాలు.. పెద్ద ఎత్తున గుండాటలు
- బెట్టింగ్ పేరుతో మారుతున్న కోట్లు
- హైకోర్టు ఆదేశాలు, పోలీసుల ఆంక్షలు బేఖాతరు
- కత్తులు కట్టి మరీ బరితెగించిన పందెగాళ్ళు
- గ్రామాలవారీగా బరులు
- ఉమ్మడి తూర్పు జిల్లాకు జూదగాళ్ళ క్యూ
- ఏరులై పారిన మద్యం, సారా - జూదంలో చేతులు మారిన కోట్లు
- తొలిరోజు రూ.20 కోట్లు
- గుండాట, పేకాటలపై పోలీసులు వాకలపూడిలో దాడి- కానరాని యాక్షన్ టీమ్‌లు

ఆపేదెవడు... అడ్డుకునేదెవడు... అంతా మా ఇష్టం... కోడి పందాలు...గుండాటలోనూ అదే జరిగింది. గడిచిన కొన్ని రోజులుగా కోడి పందాలు జరగనివ్వమని ప్రతిన బూనిన పోలీసులు బరుల వద్ద ఫ్లెక్సీలు పెట్టించారు. జూదరుల ముందు ఆఖరికి తొలిరోజే చేతులెత్తేశారు. షరా మామూలుగా వైసీపీ నాయకులు బరితెగించి... రెచ్చిపోయారు. బౌన్సర్లు, డ్రోన్‌లతో బరుల వద్ద సందడిచేశారు. లక్షల్లో కోడి పందాలు... వేలల్లో గుండాటలు జరిగిపోయాయి. అయితే చివరి నిమిషంలో కోడి పందాలకు ఓకే గానీ... గుండాట, పేకాట నిర్వహించనివ్వమని ప్రతిన బూనినా అదీ జరగలేదు.ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో 600 పైగా బరులు వేసి కోడిపందాలు నిర్వహించారు. ఇందులో పెద్దవి 90 వరకూ ఉండగా... మిగిలినవి చిన్నవిగా నిర్వహించారు. తొలిరోజు భోగి నాడు మధ్యాహ్నం 11.30 నుండి గుండాట, పేకాట, మద్యం, సారా అన్ని అక్రమాలు జరిగిపోయాయి. సుమారు రూ.20 కోట్లు వరకూ చేతులు మారినట్లు సమాచారం.

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో



- మిగతా 2 లో..

# జగన్ ప్రజా వ్యతిరేక నిర్ణయాల ఉత్తర్వులు

## భోగి మంటల్లో దహనం

మొదటిపేజి తరువాయి

మంటలో వేసి తగులబెట్టి ఏపీకి పట్టిన కీడు పోవాలి-ఏపి వెలగాలి" అని పెద్ద ఎత్తున నినదించారు. ఈసందర్భంగా కొండబాబు మాట్లాడుతూ సూర్యుడు మకరంలో ప్రవేశించడంతో ఆంధ్ర రాష్ట్రంలో సంక్రాతి ఏర్పడితే పండుగ వాతావరణం వస్తుందని, కానీ నేడు జగన్ ప్రభుత్వం ఇంటికి పోయిన రోజే రాష్ట్ర ప్రజలకు నిజమైన పండుగ వస్తుందని రాష్ట్రప్రజలు భావిస్తున్నారని, జగన్‌రెడ్డి వికృత చేష్టలు, కక్షసాధింపులతో 2023వ సంవత్సరంలో రాష్ట్రం ఆర్థికంగా, అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడిపోయిందని,జగన్ రెడ్డిపై ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికి, ప్రతిపక్షం గొంతు నొక్కేందుకు జగన్మోహన్ రెడ్డి తెచ్చిన చీకటి జీఓ-01 తీసుకువచ్చాడని, ప్రజాస్వామ్యంపై గొడ్డలి వేటు వేసేలా జీఓ-01 తెచ్చి, పోలీసులను అడ్డుపెట్టి ప్రతిపక్ష నేతల కార్యక్రమాలపై ఉక్కుపాదం మోపిన దుర్మార్గుడు జగన్ రెడ్డిని, భావితరాలను పుష్టిగా ఉండేలా చూసుకుంటున్న అంగన్వాడీలు వేతనాలు పెంచాలని అడిగినందుకు వారిపై ఎస్మా చట్టాన్ని ప్రయోగించిన నియంత జగన్ రెడ్డిని, నాలుగున్నరేళ్ల పాలనలో రాష్ట్రాన్ని గాలికొదిలేసి నిధులు, సహజ సంపదను కొల్లగొట్టి లక్షల కోట్లు దోచుకొని, ప్రశ్నించే గళాలపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపడం, చీకటి జీఓలు అమలు చేస్తూ నిర్బంధించడం తప్ప జగన్ రెడ్డికి అభివృద్ధి చేతకాదని, ఏపీని అన్ని విధాలా వైసీపీ ప్రభుత్వం వెనుకంజలోకి నెట్టేసిందని, మహిళలు, దళితులపై నేరాల్లో మాత్రం ఏపీని జగన్ ముందు వరుసలో నిలిపాడని, జగన్ రెడ్డి ఏపీలో తన సామాజికవర్గాన్ని పెంచి పోషించడం తప్ప ఇతర సామాజికవర్గాలకు చేసిందేమీ లేదని, పాడిపంటలు, ధాన్యం రాశులు, చక్కని సంస్కృతి, సాంప్రదాయాల మధ్య సంక్రాంతి ఆనందాల్లో మునిగి తేలాల్సిన ఆంధ్రప్రదేశ్ ను జగన్ రెడ్డి రూ.10 లక్షల కోట్ల అప్పుల్లో ముంచి, రైతుల మెడకు ఉరితాళ్లు బిగించి, గంజాయి, డ్రగ్స్ వంటి వికృత సంస్కృతిని తెచ్చి రాష్ట్ర యువత భవిష్యత్తును సర్వనాశనం చేశాడని, ఈ భోగి మంటల్లో సైకో పాలన ప్రభుత్వం కాలి బూడిది అయ్యి, రాష్ట్రాన్ని దుష్టపాలన నుండి విడిపించాలని ప్రతి పౌరుడు కోరుకుంటున్నాడని, రాబోయే సంక్రాంతి పండుగను తెలుగు ప్రజలంతా సంతోషంగా గడుపుకోవాలంటే ఈ సైకో పోవాలి సైకిల్ ప్రభుత్వం రావాలి అనే నినాదాన్ని తెలుగు ప్రజలంతా నినదీస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, గ్రంధి బాబ్జి, ఒమ్మి బాలాజీ, తుమ్మల రమేష్, గాది శివ రామకృష్ణ, పసుపులేటి వెంకటేశ్వరరావు, మల్లాడి గంగాధరం, నల్లూరి శ్రీనివాసరావు, ప్రతాప్ కుమార్, అశోక్, చింతలపూడి రవి, గోపిశెట్టి బూరయ్య, సంఘానికి గంగాధర్, సంఘాని నాగూర్, కేలంగి ప్రసాద్, బండి నరేంద్ర, మద్దూరి బాలకృష్ణ, జొన్నాడ వెంకటరమణ, కోడూరు పెద్ద, అమలకంటి బలరాం, గుమ్మల్ల చిన్నా, పిన్నంరెడ్డి బుజ్జి, కలిదిండి సురేష్, కంకటాల శ్రీనివాస్, ఉదయ్, బొడ్డు రాజు, మాతా చిన్నా, మల్లాడి లోవరాజు, పాలిక నాని, తదితరులు పాల్గున్నారు.



## ప్రజల ప్రయోజనాల కోసం టీడీపీ - జనసేన కలయిక

### ఏలూరు టీడీపీ ఇంచార్జి బడేటి చంటి

**ఏలూరు,మేజర్‌న్యూస్:** సంక్రాంతి సంబరాలలో భాగంగా ఆదివారం భోగి పండుగను స్థానిక పవర్ పేట బడేటి క్యాంపు కార్యాలయం నందు సాంప్రదాయక రీతిలో ఏలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బడేటి రాధాకృష్ణయ్య (చంటి) నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం తెలుగుదేశయి జనసేన కలిసి పనిచేయడానికి నిర్ణయించారని, అలాగే జనసేన తెలుగుదేశం పార్టీ ఉమ్మడిగా తీసుకునే నిర్ణయాలను తెలుగుదేశం పార్టీ జనసేన నాయకులు, కార్యకర్తలు అనుసరించాలనికోరారు. రాష్ట్ర ప్రజలుఈనరకాసురుడి ప్రభుత్వం వలన పడుతున్నకష్టాలుతొలగాలని,ప్రజలంతా ఆయురారోగ్యాలతో సిరిసంపదలతో జీవించాలని మనసారా కోరుకుంటున్నామని అని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలల్లో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'బరి' తెగించారు

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**

కోడి పందేలు నిర్వహించరాదంటూ హైకోర్టు ఉత్తర్వులతో ఆదేశించినా... పోలీసులు పందెంగాళ్ళకు కఠిన చర్యలు తప్పవని ప్రతీ బరీ వద్ద బ్యానర్లు కట్టించినా..స్వయంగా కలెక్టర్లే హెచ్చరించినా... పందెగాళ్ళు, జూదర నిర్వాహకులు బేఖాతర్ అన్నారు. ఫలితంగా భోగి తొలిరోజు సంప్రదాయం ముసుగులో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 600 కోడిపందాల బరులు, వందల సంఖ్యలో గుండాట, పేకాట, మద్యం, సారా, అశ్లీలనృత్యాలు యధేచ్చగా సాగాయి..ఈ ఒక్కరోజులోనే సుమారు రూ.20 కోట్లు చేతులు మారగా.. మిగిలిన రెండు రోజుల్లో ఎన్ని కోట్లు చేతులు మారవచ్చో అనిఅంచనావేస్తున్నారు. ఇందులో వైసీపీ నాయకులు ప్రముఖంగా వ్యవహరించడం, తెర వెనుక ఎమ్మెల్యేలు సహకరించడంతో బరి తెగించారు. దీంతోపందెంగాళ్ళకుపగ్గాలువేసేవారే లేకుండాపోయారు. కాకినాడ, అమలాపురం, రాజమహేంద్రవరంలలో అధికార పార్టీ నాయకులు విచ్చలవిడిగా రెచ్చిపోయారు. అతిపెద్ద కోడిపందాల బరులు 60 కి పైగా వేశారు. బరుల చుట్టూ గ్యాలరీలు ఏర్పాటు చేశారు. పందేలు జరుగుతున్న తీరును చేతి కెమేరాలు, డ్రోన్‌లతో చిత్రించారు. ఈ బరుల్లో ప్రతీ పందెం లక్షల్లో సాగింది. ప్రతీ బరిలో 20 నుంచి 30కి పైగా గుండాట శిబిరాలు ఏర్పాటు చేసి జూదాన్ని ప్రోత్సహించారు. ఒక్కో శిబిరానికి 5 లక్షలు తీసుకున్న నిర్వాహకులు రూ.కోటి వరకూ వెనకేశారు. రాత్రి వేళల్లోనూ పందేలు యధేచ్చగా నిర్వహించారు. ఒక్కో పెద్ద బరిలో రోజుకు రెండు కోట్ల చొప్పున చేతులు మారినట్లు చెబుతున్నారు. గుండాట నిర్వాహణను సొంతం చేసుకున్నవారు లక్షల్లో రోజు ఆర్జించి అమాయక ప్రజల నుంచి డబ్బులు మాయ చేస్తున్నారు. హైకోర్టు ఆదేశాలు కఠినంగా ఉన్నా... పోలీసుల బెదిరింపులు ఉన్నా... ఆంక్షలన్నిటినీ పట్టించుకోవడం లేదు పందెంరాయుళ్ళు. గతంతో పోల్చుకుంటే ఈసారి మరింత జోరుగా పందాలు సాగుతున్నాయి. ఉభయ గోదావరి జిల్లాల్లో భారీగా కోడి పందాల సందడి కనిపించింది. ఫ్లడ్‌లైట్ల వెలుగులో పందాలు నిర్వహిస్తున్నారు. కోడి పందాల్లో పాల్గొంటున్నవారు శిబిరాల వద్దే మద్యం తాగుతూ మాంసం తింటూ ఎంజాయ్ చేస్తున్నారు. కోడి పందెం స్థావరాల దగ్గర మద్యం అయితే ఏరులై పారుతోంది. పోలీసులు కూడా చూసీచూడనట్టుగా వ్యవహరించడంతో పందెంరాయుళ్ళు రెచ్చిపోతున్నారు. పెద్ద పెద్ద బరుల వద్ద సెక్యూరిటీగా నిర్వాహకులు బౌన్సర్లను పెట్టి... పాస్ అంటేనే లోపలికి పంపారు. పూర్తిస్థాయిలో తనిఖీలు చేసిన తర్వాతే లోపలికి పంపుతున్నారు. కోడి పందాల ముసుగులో గుండాట, పేకాట, అశ్లీల నృత్యాలు, సారా..ఇలాఅన్నిఅసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నవారిపై హైకోర్టు ఆదేశానుసారం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# 'కలిసికట్టు'గా భోగి మంటల సంబరాలు

**ఉమ్మడిగోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**

సంకురాతిరి వచ్చేసింది. కానీ సందడి మాత్రం కొద్దిగానే కనిపిస్తోంది. పాశ్చాత్య మోజులో పడి మన సంస్కృతి, సంప్రదాయాలు, పండుగలు, ఆచారాలనుచాలామందిమరిచిపోతున్నారు. నానాటికీ అంతరించిపోతున్న ఆచారాలను బతికించాలనే తలంపుతో కాకినాడ జిల్లా కేంద్రంలో వినూత్నంగా భోగిపండుగ సంబరాల కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆర్ఎంసి వాకర్స్ క్లబ్ సభ్యులు మరియు క్లీన్ అండ్ గ్రీన్ సొసైటీ ఛైర్మన్ బొడా ఆనంద్‌నేతృత్వంలో కాకినాడ ఆర్ఎంసి మైదానంలో భోగి పండుగ సంబరాల పేరుతో అందరూ సాంప్రదాయ దుస్తులు ధరించి ఆనందంగా భోగి మంటలువెలిగించి...కలిసికట్టుగా సందడి చేయడంతో మంచి స్పందన కనిపించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ సమైఖ్యత, సదాచారం సంతోషంతోపాటు మంచి పవిత్ర భావాలను పరిరక్షించి, సంస్కృతిని కాపాడటమే మన పండుగల పరమార్ధమని అన్నారు. అయితే నేటి తరానికి ఆ విలువలు తెలియడం లేదని.. ఈ భోగి పండుగను ఇలా సాంప్రదాయబద్ధంగా చేయడం మంచి పరిణామం అని అభినందించారు. ఛైర్మన్, చార్టెడ్ అకౌంటెంట్ బొడా ఆనంద్ మాట్లాడుతూ పాశ్చాత్య మోజులో పడి మన సంస్కృతీ సంప్రదాయాలను మర్చిపోతున్నామని... వాటికి మళ్ళీ జీవం పోయాలనే తలంపుతోనే ఈకార్యక్రమం అందరి సమిష్టితో తలపెట్టామని, విజయవంతంగా ఆనందంగా జరగడం సంతృప్తిని ఇచ్చిందన్నారు. 15 ఏళ్ళుగా క్లీన్ అండ్ గ్రీన్ సొసైటీ ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రముఖ వ్యాపారవేత్త రంగ మాట్లాడుతూ కలిసికట్టుగా ఈ కార్యక్రమం నిర్వహించడం, ఇంతటి స్పందన లభించడం భవిష్యత్తులో మంచి కార్యక్రమాల నిర్వహణకు స్ఫూర్తినిస్తుందని అన్నారు. బజాజ్ షోరూమ్ అధినేత సతీష్ మాట్లాడుతూ కనుమరుగైపోతున్న మన పండుగల విశిష్టతల గురించి నేటి తరానికి తెలియజేయడం కోసం ఆర్ఎంసి గ్రౌండ్‌లో భోగి పండుగ సంబరాల కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. తెలుగుదేశం నాయకులు, కాపు నేత రాజారపు మహేష్ మాట్లాడుతూ ఎంతో ఉత్సాహంగా, సాంప్రదాయ దుస్తులతో, ఆటపాటలతో కోలాహలంగా కలిసికట్టుగా భోగి పండుగ సంబరాల నిర్వహణ నేటి తరానికి ఒక మెసేజ్‌లా ఉందన్నారు. మన సంప్రదాయాలు అందరికీ పంచడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు.





ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పోర్టు ఆఫీసర్ రాధాకృష్ణ, కొండన్న, యాక్స్ ఎన్ యాక్స్ క్లాత్ షోరూం సతీష్, వ్యాపారవేత్త అహమ్మద్, ప్రసాద్ రెడ్డి, మురళీ, టైటాన్ వాచ్ షోరూమ్ అధినేత నగేష్,హై కోర్టు న్యాయవాది, జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆంధ్రరాష్ట్ర అధ్యక్షులు కొమ్మన సతీష్,పెద్దయెత్తున మహిళలు,వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

# కో"ఢీ"దే విజయం

- సంక్రాంతికి గెలిచిన కోడి
- దెబ్బ తిన్న ఖాకి
- చివరకు చేతులు ఎత్తేసిన పెదపూడి పోలీస్
- హైకోర్ట్ ఆదేశాలు బేఖాతారు
- కోర్ట్ మెట్లు ఎక్కనున్న కాకినాడ కలెక్టర్, ఎస్పీ
- జి.మామిడాడ, కైకవోలు సెంటర్, గండ్రేడు సెంటర్, రాజుపాలెం, పెదపూడిలో భారీ స్థాయిలో పందాలు
- సాక్షాలతో ఫిర్యాదు చేసిన పట్టించుకోని పోలీస్





**పెదపూడి, మేజర్ న్యూస్ :** ప్రతి ఏడాది లాగానే ఈ సారి కూడా కోడీ కత్తిదే పైచేయి అయ్యింది. కోడి కత్తి చేతిలో పోలీస్ శాఖ బలయ్యింది. గౌరవ హైకోర్ట్ ఆదేశాలను పోలీస్, రెవెన్యూ శాఖాధికారులు బేఖాతారు చేస్తూ హైకోర్ట్ ను తప్పు దారి పట్టించాయి. అధికార పార్టీ నేతల ఒత్తిళ్లకు, పందాల నిర్వాహకులు ఇచ్చే భారీ అమ్యామ్యా లకు కక్కుర్తి పడిన పోలీస్ అధికారులు న్యాయస్థానం కళ్ళను పొడిచారు. సంప్రదాయం ముసుగులో బహిరంగంగా యదేచ్ఛగా కోడీ పందాలు, గుండాట, పేకాట, అక్రమ మద్యం అమ్మకాలు జోరుగా సాగిన పోలీస్ శాఖ అటు వైపు కన్నెత్తి కూడా చూడకపోవడం గమనర్హం. పెదపూడి మండలంలో పోలీస్ శాఖ దగ్గర ఉండి గౌరవ హైకోర్టు ను అపహాస్యం చేసిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఆదివారం అయినా భోగి రోజునా ఉదయం 8 గంటలకు పెదపూడి మండలం అచ్యుతపురాత్రయం, పెదపూడి లోని కైకవోలు సెంటర్, సహపురం, కాండ్రేగుల, సంపర, చింతపల్లి, వేండ్ర, రాజుపాలెం, గండ్రేడు సెంటర్, గొల్లల మామిడాడ తదితర గ్రామాల్లో కోడీ పందాలు, గుండాటా, పేకాట, అక్రమ మద్యం అమ్మకాలు జోరుగా సాగాయి. కొట్లాది రూపాయలు చేతులు మారాయి. కొన్ని వందల కుటుంబాలు రోడ్లు పాలయ్యాయి. బిక్కవోలులో అనపర్తి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్య నారాయణ రెడ్డి ఈ కోడి పందాలను ప్రారంభించడం విశేషం. ఈ అసాంఘిక కార్యకలాపాలకు పెదపూడి పోలీసులు దగ్గర ఉండి మద్దతు ఇవ్వడంపై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఒక పక్క పోలీస్ శాఖ కోడీ పందాలు జరగకుండా అడ్డుకుంటామంటూ మేక పోతు గాంభిర్యం ప్రదర్శించిన చివరకి పందెం రాయుళ్ళు ఇచ్చే కోశా మాంసం, లక్షలాది రూపాయలకు పోలీసులు జీ హుజూరు అంటూ చేతులు ఎత్తేయడం పై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. మండలంలో ఏ ఏ గ్రామంలో జోరుగా పందాలు సాగుతున్నాయో ఫోటోలు, సాక్ష్యధారాలతో సహా పెదపూడి ఎస్ఐకు పిర్యాదు చేస్తే ఆయన మాత్రం చూస్తాం, చేస్తాం అంటూ దాటా వేస్తూ, చివరకి ఫోన్ ఎత్తడం మానేశారు. గౌరవ హైకోర్ట్ ఉభయ గోదావరి జిల్లాలో ఎట్టి పరిస్థితిలో కోడీ పందాలు జరగకుండా చూడాలని, లేని పక్షంలో జిల్లా కలెక్టర్ లు, ఎస్పీలు వ్యక్తిగతంగా కోర్ట్కి హాజరు అయ్యి సమాదానం చెప్పాలని ఉత్తర్వులు ఇచ్చిన కనీసం లెక్క చేయలేదు అంటే హైకోర్టు ఆదేశాలను ఏ విధంగా అమలావుతున్నాయో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. దీంతో పోలీసులు హైకోర్టు ఆదేశాలను పట్టించుకోకపోవడం పై జంతు ప్రేమికులు సూరాబత్తుల గోపాల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. దీని పై హైకోర్ట్ను ఆశ్రయిస్తామని, జిల్లా కలెక్టర్, ఎస్పీలను హైకోర్టులో నిలాదీస్తామని తెలిపారు.

**–కోడి పందాలపై ఎస్ఐ వివరణ**

పెదపూడి మండలంలో జోరుగా సాగుతున్న కోడిపందాలు, గుండాట, అక్రమ మద్యంవంటిఅసాంఘికకార్యకలాపాలు జోరుగా సాగుతున్నాయి. అదే విధంగా హైకోర్టు ఆదేశాలను పెదపూడి ఎస్ఐ శోభన్ కుమార్ దగ్గర భోగి రోజు ఆదివారం ఉదయం ప్రస్తావించంగా ఎస్ఐ స్పందిస్తూ ఎట్టి పరిస్థితుల్లో అసాంఘిక కార్యాకలపాలకు చోటు లేదు అంటూ మేకపోతు గాంభిర్యంతో చెప్పారు. సాయంత్రం వచ్చే సరికి ఫోన్ ఎత్తడం మానేశారు. పోలీస్ స్టేషన్కి వెళితే అందుబాటులోకి రాలేదు.

## జీఓ ప్రతులను తగలబెట్టిన అంగన్వాడీలు



**కూనవరం, మేజర్ న్యూస్ :** మండలంలోని అంగన్వాడీల సమ్మె యధావిధిగా కొనసాగింది. ఈ సమ్మె శిబిరంలో భోగి పండుగ నిర్వహించి భోగి మంటలలో జీ.వో. నెంబర్ రెండు కాగితాలను అంగనవాడీలు స్థానిక ప్రజల సమక్షంలో దగ్ధం చేసారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు అన్నపూర్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఐదు సంవత్సరాల కాలంలో నిత్యవసర వస్తువుల ధరలు పెట్రోల్, డీజిల్ అన్ని రకాల గృహోపకరమైన వస్తువులపై విపరీతమైన రేట్లు పెంచిందని అన్నారు. ప్రస్తుతం ఏది కొని తినే పరిస్థితి లేదని అన్నారు.అంగన్వాడీలు అప్పట్లో పాదయాత్రలో ముఖ్యమంత్రి జగన్ ను కలిసి చాలీచాలని జీతాల గురించి అర్ధాకలి బతుకుల గురించి విన్నవించడం జరిగిందని అన్నారు. అప్పుడు మాట ఇచ్చారని వారికి ఇచ్చిన మాట నేటికీ అమలు పరచక పోగా అంగన్వాడీలను తీవ్ర మానసిక క్షోభకు గురి చేస్తున్నారని అన్నారు.ఈ పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. రానున్న కాలంలో అంగన్వాడీ ల పోరాటాన్ని తీవ్ర స్థాయిలో పోరాటం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కొమరం పెంటయ్య,తాళ్లూరి శ్రీనివాసరావు, గిరిజన సంఘం నాయకుడు పాయం సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

## 34వ రోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె



**పెద్దాపురంరూరల్,మేజర్న్యూస్:** ఎపి అంగన్వాడీ వర్కర్స్ &హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక సమ్మె ఆదివారానికి 34వ రోజుకు చేరుకుంది. స్థానిక మున్సిపల్ సెంటర్లో సమ్మె శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 34వరోజుభోగి పండుగ రోజు రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమ్మె నిషేధిస్తూ ఇచ్చిన ఎస్మా చట్టం జి.ఓ.నెం.2 కాపీలను భోగి మంటలలో దగ్ధం చేశారు. అనంతరం మిరపకాయల వీధివరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకురాలు దాడిబేబిసమ్మె శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్లను రాష్ట్ర ప్రభుత్వం పండగ పూట కూడా రోడ్డున పడేసిందని, చర్చల పేరుతో ప్రభుత్వం ఆటలాడుతుందని, ప్రజల మద్దతు కోరుతూ జగనన్నకు చెబుదాం కోటి సంతకాలతో కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు డి.క్రాంతికుమార్, ఎన్.సూరిబాబులు, రెడ్డి సీతారత్నం, పేపకాయల వీరవిజయ లక్ష్మీ, టి.ఎల్.పద్మ, సావిత్రి, స్నేహ, కాలె దేవి, నెహ్రూ కుమారి, చంటమ్మ, నాగమణి, లోవతల్లి, వసంతలక్ష్మీ, తులసి,వరలక్ష్మీ,అంగన్వాడీవర్కర్లు,ఆయాలు పాల్గొన్నారు.

## రావిపాటి ఆధ్వర్యంలో 'సమాజానికి మీరే గౌరవం కావాలి మాకు మీ అనుభవం'





**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ సిటిలో జనసేన పార్టీ కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ సూచనలతో కాకినాడ సిటీలోని సీని యర్ సిటిజన్స్ని గౌరవించుకుని వారి అనుభవ పాఠాలతో సూచనలు కోరుతూ సమాజానికి మీరే గౌరవం కావాలి మాకు మీ అనుభవం కార్యక్రమం ఆదివారం రావిపాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మెహర్ నగర్ ప్రాంతంలో జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ శ్రేణులు సీనియర్ సిటిజన్ల ఇంటికి వెళ్ళి కలుసుకుని వారియొక్క క్షేమ సమాచారం తెలుసుకున్నారు. జనసేన పార్టీని ప్రజలకు సంక్షేమం అందించేందుకు సుపరిపాలనతో ముందుకు తీసుకువెళ్ళేందుకు తమ పార్టీ నాయకులు పవన్ కళ్యాణ్కి లేఖ రూపంలో సలహాలను సూచించవలసినదిగా కోరుతూ వారికి పోస్టల్ కవరుని అందచేసారు. ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి పెద్దలని గౌరవించడం కాదుకదా కనీసం పట్టించుకునే తీరిక కూడా లేదనీ, ఈ ముఖ్యమంత్రి మనస్తత్వం ఓటు బ్యాంకు మీద ప్రేమ తప్ప భావితరాలను తీర్చిదిద్దే పెద్దల మీద ఉండదని విమర్శించారు. లోగడ మొండివాడు రాజుకన్నా బలవంతుడు అని అనేవారనీ కానీ నేడు రాజే మొండివాడు అయితే ఎలా ఉంటుందో ఈ వై.సి.పి. ప్రభుత్వం వచ్చాకా చూస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ముమ్మిడి రవిచంద్ర, తుమ్మలపల్లి సీతారాం, పెదిరెడ్డి జగ్గారావు, మీసాల లక్ష్మీవెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాలలో మన ఊరు... మన ఆట



**దేవరపల్లి, మేజర్ న్యూస్ :** మన ఊరు మన ఆట సంక్రాంతి సంబరాలలో మహిళలకు ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు అన్నారు. రాష్ట్ర జనసేన పార్టీ పిలుపు మేరకు ఆదివారం గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం యాదవోలు గ్రామంలో మన ఊరు మన ఆట సంక్రాంతి సంబరాల్లో భాగంగా మహిళలకు, యువతులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సువర్ణ రాజు మాట్లాడుతూ సంక్రాంతి సాంప్రదాయ ముసుగులో యువత చెడు వ్యసనాలకు లోనుకావద్దని అన్నారు, ఈ సందర్భంగా పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు అనిశెట్టి గంగరాజు గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్, ముమ్మడి బాలకృష్ణ, కాపు సంక్షేమ సేన తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి అనిశెట్టి మధు , తాత బాబు, దేగల రమణ, బల్లే సతీష్, రావుల సతీష్, అనిశెట్టి వరలక్ష్మి, వంకాయల సత్తిపండు, బల్లే వీరబాబు, దొరబాబు, కిరణ్, సుమంత్, వీర మహిళలు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముగ్గులు వేస్తున్న యువతులపై దూసుకెళ్లిన లారీ : ఒకరి దుర్మరణం



**మరొకరి పరిస్థితి సీరియస్.. కానుకొల్లులో సంక్రాంతి పండగ రోజు విషాదం**

**మండవల్లి, మేజర్‌న్యూస్:** మండవల్లి మండలం  కానుకొల్లు గ్రామంలో నేషనల్ హైవే పక్కన గత అర్ధరాత్రి సంక్రాంతి సందర్భంగా ముగ్గులు వేస్తున్న ఇద్దరు విద్యార్థినిలపై లారీ దూసుకు వెళ్ళడంతో ఒకరు మృతి చెందగా మరొకరు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.సంక్రాంతి సందర్భంగా ఇంటి ముందు ముగ్గులు వేస్తున్న ఇద్దరు విద్యార్థినిలపై నిర్లక్ష్యంగా లారీ నడిపి  ఒకరి ప్రాణాలు బలిగొన్నారు.పగిళ్ల తేజస్విని(16) మృతి చెందగా, 17 సంవత్సరాల వయసు గల పల్లవి దుర్గకి తీవ్ర గాయాలవడంతో గుడివాడ గవర్నమెంట్ హాస్పిటల్‌కు తరలించారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు, కానుకొల్లు గ్రామ ప్రజలు మాకు న్యాయం జరగాలని తేజస్విని మృతదేహంతో నేషనల్ హైవేపైన రోడ్డుపై బైఠాయించారు. మండవల్లి, ముదినేపల్లి, కలిదిండి కైకలూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని, ఇద్దరు పరిస్థితులు సర్దుబాటు చేశారు. కేసు దర్యాప్తుప్రారంభించారు.

# ‘ఢీ’ కొంటున్న పందెం కోళ్ళు









**ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కోడిపందాలు జోరుగా గుండాట, జూద క్రీడలు**

**ఏలూరు,సూర్యబ్యూరో:** సాంప్రదాయబద్ధంగా ప్రతి ఏటా వచ్చే సంతోషాల సంక్రాంతి పండుగ అంటేనే అందరిలో ఆనందం, ఆహ్లాదం, కుటుంబ సభ్యుల్లో  నూతన వస్త్రాలు, పిండి వంటల సందడి,సెలవుల్లోచిన్నారులఆట,పాటలుకనిపిస్తాయి.  వినిపిస్తాయి. సంక్రాంతి సెలవులకు  దేశ,విదేశాల నుండి స్వగ్రామాలకు తరలిరావడం ఆనవాయితీ. ఆ తర్వాత కొత్త సినిమాల సందడి, కోడిపందాల  వినోదం ప్రతిఏటా జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిఏటాకోడిపందాలనిర్వహిస్తేసహించేదిలేదంటూ,కోడి పందాల బరులు ధ్వంసం  చేస్తూ , కోడి కత్తులు తయారు చేసే వారిపై బైండోవర్ కేసులు పెడుతూ, గుండాట, కోసాట, తదితర దూత క్రీడలు జరగకుండా చేస్తామంటూ నానా హంగామా చేయడం పరిపాటి. అయితేరాజకీయపార్టీలకతీతంగాఅందరూ కోడిపందాల లోసరదాగా, సాంప్రదాయ బద్ధంగా పాల్గొనడం జరుగుతోంది. ఉమ్మడిపశ్చిమగోదావరిజిల్లా వ్యాప్తంగా కోడిపందాలు ఆరంభమయ్యాయి.పలుచోట్ల పోలీసు యంత్రాంగం, రెవిన్యూ యంత్రం కలిసికోడిపందాల బరులుమోసం చేస్తుండగా, మరో వైపున కొత్తవి గెలుస్తున్నాయి.సోమ,మంగళ,బుధవారాల్లో కోడిపందాలు, జూద క్రీడలు, రహస్యంగా మద్యం విక్రయాలు, మాంసాహారం భోజనాలు,బిర్యానీలఅమ్మకాలు  జోరందుకుంటాయి. ప్రభుత్వ యంత్రాంగం కూడా చూసి, చూడనట్టుగా, తెలుగువారి సాంప్రదాయాలను గౌరవిస్తూ,శాంతిభద్రతలు పర్యవేక్షిస్తూ ఉండడం ఆనవాయితీ. ఆదివారం నాటికే, భోగి పండుగ రోజు నుంచే దాదా పుగా అన్ని పట్టణాల్లో,గ్రామాల్లో ఊరు చివరలలో సిద్ధం చేసిన బరులు దగ్గరకు యువకులు, భీమవరం పరిసరాల్లో అన్ని బరువులు దగ్గరకు మహిళలు కూడా  వెళ్లడం ఆనవాయితీ. కొందరు కోడిపందాలు కూడా వేస్తారు. ఎక్కువగా పై పందాలు కాస్తారు. ఈ పందాలు కోట్ల రూపాయలలో జరగడం విధితమే. గత ఆరు నెలల నుండి ప్రత్యేక శిక్షణ ప్రారంభమవుతుంది. సంక్రాంతి పండుగ నాటికిఅంతా సిద్ధం చేసుకుని  కోడిపందాల్లో పాల్గొంతున్నారు. ఈ పందాలు పగలు,రాత్రి తేడా లేకుండా, కొన్నిచోట్ల ఫ్లడ్ లైట్ల వెలుగులోసందడి సందడిగా జరుగుతాయి. ఈవిధంగాసాంప్రదాయసంక్రాంతివేడుకలు వైభవంగా  అందరూ జరుపుకోవడం  ఆనవాయితీ.కాగాకామవరపుకోట  మండలం ఆడమిల్లి గ్రామంలో రాత్రి12గంటలసమయంలో పోలీసుల జీప్‌సైరన్ విని పరిగెత్తుతూ అనారోగ్యంతో ఉన్న శ్రీనివాస్ అనే వ్యక్తి  మరణించాడుఅనికొందరు  వివరిం  చారు.అయితే ఈవిషయమై తమకుఎటువంటిఫిర్యాదు అందలేదని తడికలపూడి పోలీసులు  తెలిపారు.ఈఒక్కవిషయంమినహాజిల్లా  అంతటా ప్రశాంతంగా,పకడ్బందీగాకోడిపందాలునిర్వహి  స్తున్నారు. పార్టీలకతీతంగాఎమ్మెల్యేలు,ఎంపీలు,మాజీశాసన సభ్యులు ,ఇతర ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, ప్రజలు బరుల దగ్గరకు వెళ్లి కోడిపందాలను తిలకిస్తూ, వారిని ప్రోత్స హిస్తూఆనందోత్సాహాల మధ్యసంక్రాంతిపండుగను చేసుకుంటు న్నారు.





## భోగి మంటల్లో జగన్ బూటకపు వాగ్ధానాలు

**– రానున్నది టిడిపి –జనసేన ప్రభుత్వం: చింతమనేని**

**దెందులూరు,మేజర్ న్యూస్ :** భోగ భాగ్యాలను ఇచ్చే భోగి పండుగ, సకల సిరులను అందించే సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలనుకాంక్షిస్తున్నట్లుమాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.చింతమనేని స్వగ్రామందుగ్గిరాలలోఆదివారం తెల్లవారుజామున జరిగిన భోగి వేడుకల్లో గ్రామస్థులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా దుగ్గిరాల ప్రజలకు,దేశవిదేశాల నుంచి తమ సొంత గ్రామానికి చేరుకున్న గ్రామస్థుల కుటుంబ సభ్యులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా చింతమనేని ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ,“పదవీ కాంక్షతో బూటకపు వాగ్ధానాలు చేసి ముఖ్యమంత్రి అయిన జగన్మోహన్ రెడ్డి వల్ల రాష్ట్రం సర్వ నాశనం అయిందని, కోట్లాది మంది ప్రజలు ఎన్నో అవస్థలు పడుతూ జీవిస్తున్నారని చింతమనేని అన్నారు. సర్వశిక్ష అభియాన్ సహాఎంతోమంది సిబ్బందిని రెగ్యులరైజ్ చేస్తామన్న హామీని నేడు గాలికి వదిలేశారు అని, ఆఖరికి పిల్లలకు పౌష్టిక ఆహారం ఇచ్చే అంగన్వాడీ సిబ్బంది సైతం నెలరోజులుగా తమ సమస్యల పరిష్కారం కోసం రోడ్ల మీదకెక్కి సమ్మె చేస్తుంటే కనీస జాలి లేకుండా పిచ్చుక మీద బ్రహ్మాస్త్రంలాగాజగన్మోహన్ రెడ్డి వారిపై ఎస్మా ప్రయోగించటం సిగ్గు చేటని చింతమనేని అన్నారు. రేషనలైజేషన్ పేరుతో ప్రభుత్వ స్కూళ్లను జగన్ సర్కార్ కుదిస్తున్నారని, 4టైల్స్ ముక్కలు అంటించి  వాటినే స్కూళ్లలో నాడు – నేడు అంటున్నారని, పేదవాడికి సరైన వైద్యం అందే పరిస్థితి ప్రభుత్వ ఆసుపత్రుల్లో నేడు లేదని అన్నారు. అందువల్లనే వైఎస్ జగన్ బూటకపు హామీల ప్రతులను భోగి మంటల్లో వేసి తగులబెట్టడం జరిగిందని అన్నారు.  ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ జనసేన నాయకులు, ఏలూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అబ్బినేని విజయ్ కుమార్, నాయకులు మహేష్ యాదవ్, దుగ్గిరాల గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీదేవి మహంకాళమ్మ తల్లి జాతర మహోత్సవాల్లో డిప్యూటీ సీఎం



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** తాడేపల్లిగూడెం కొబ్బరితోటలోని శ్రీదేవి మహంకాళమ్మ తల్లి 44వ వార్షిక జాతర మహోత్సవాలు భోగి పండుగనాడు  ఆదివారం, మధ్యాహ్నం  ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సిఎం, దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొట్టు సత్యన్నారాయణ, మాజీ ఎమ్మెల్యే ఈలి నాని  చేతుల మీదుగా కలశస్థాపనతో ప్రారంభించారు. కాలువ గట్టున కల నూతన మహంకలమ్మ ఆలయం వద్ద నుండి అమ్మ వారు ఊరేగింపుగా బయలుదేరి కొబ్బరి తోటలో ఉన్న స్థానిక మహంకాళి అమ్మ ఆలయం వద్దకు తీసుకువచ్చి అమ్మవారికి భీమవరం మావుళ్ళమ్మ అమ్మవారి సారే సమర్పించారు.మంత్రి కొట్టు సత్యనారా యణ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. మహంకాళి అమ్మ అమ్మ వారి రథోత్సవంలో తీన్మార్ డప్పులతో కాళికాదేవి వేషధారణ వ్యాసాధ నలతో సన్నాయి డప్పులతో ఘనంగా ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణప్రముఖులునాయకులుభక్తులుభారీసంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రత్యేక దళిత పంచాయతీల ఏర్పాటుకు సి.ఎం హామి


**– ఏపి ఫైర్ డిజాస్టర్ డిజీపి పివి సునిల్ కుమార్**



**చింతలపూడి,మేజర్‌న్యూస్:** చింతలపూడి మండలంలో అదివారం భోగి మంటలు స్థానికులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏపి ఫైర్‌డిజాస్టర్ డిజీపి పివి సునిల్ కుమార్  మాట్లడూతూ ప్రతి దళిత వాడ ప్రత్యేక పంచాయతి కావాలని,దళితులు తమను తాము పరిపాలించు కోవాలని,ప్రతి దళిత వాడలకు 2 కోట్ల రూపాయలు నిధులు ఇవ్వాలని ఆయన కోరారు. ప్రతి దళితవాడల్లో సిమెంట్ రోడ్లు,డ్రైనేజిలు,మంచినిటి సధుపాయం,మోడ్రెన్ పాఠాశాలలు, మంచి ఉచిత హస్పటల్ అన్ని రావలని,గత 10 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నాం అన్నారు.ఈ విషయంపై ముఖ్యమంత్రిని కలసినప్పుడు నెల రోజుల్లో ఉత్తర్వులు ఇస్తామని హామి ఇచ్చినట్లు తెలిపారు.దళిత వాడలు ప్రత్యేక పంచాయతీలు ఏర్పాటు చేయటం నా లక్ష్యమని,వాటిని అమలు చేసుకోవటమే బాధ్యత అన్నారు. ఎమ్మెల్యే,ఎంపి సీట్లు నాకు వద్దని,అటువంటి ఆలోచనకూడాలేదనిఅన్నారు.ఈకార్యక్రమంలో యన్.యస్ రాజేంద్ర, పోడేటి రాంబబు,ఏయిమ్ నాయకులు తుల్లిమిల్లి అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో కోలుకుంటున్న గారపాటి చౌదరి

**20 తర్వాత ఏలూరుకు వచ్చి ప్రజలకు అందుబాటులో ఉంటానని ఒక ప్రకటన విడుదల**



**హైదరాబాద్/ఏలూరు, మేజర్ న్యూస్:** కంటినరంలో బ్లాక్ ఏర్పడటంతో స్టీరాయిడ్ చికిత్స తీసుకుని తద నంతరం డెంగ్యూ బారినపడ్డ భాజపా ప్రధాన కార్యదర్శి గారపాటి చౌదరి (తపన చౌదరి) హైదరాబాద్ లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకుంటున్నారు.మరో వారం రోజులు సాధారణ పర్యవేక్షణ అవసరమని వైద్యులు తెలిపారు. దాంతో ప్రస్తుతం హైదరాబాద్ లోనే ఉన్న గారపాటి చౌదరి జనవరి 20 తరువాత ఏలూరుకు వచ్చి ప్రజలకు అందుబాటులో ఉంటాను అని ఆదివారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు.

# పిల్లల్లో మేధాశక్తిని పెంచేందుకు చెస్ పోటీలు దోహదం




**ఏలూరు,మేజర్‌న్యూస్ :** పిల్లల్లో మేధాశక్తిని పెంచేందుకు చెస్ పోటీలు దోహదపడతాయని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి అన్నారు. డివైఎఫ్ఐ సంక్రాంతి యువజన ఉత్సవాల్లో భాగంగా చెస్ జిల్లా ఓపెన్ టోర్నమెంట్లో గెలుపొందిన విజేతలకు ఆయన ఆదివారం బహుమతులు అందించారు. ఈ సందర్భంగా డి వై ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు పి దుర్గాప్రసాద్ అధ్యక్షతన బహుమతి ప్రధానోత్సవం సభ జరిగింది ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రవి మాట్లాడుతూ చెస్ పోటీలు పిల్లల్లో మేధాశక్తిని పెంపొందించేందుకు దోహదం చేస్తాయని అన్నారు. ప్రతి సంవత్సరం డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ ఐద్వా తదితర ప్రజాసంఘాలు సంక్రాంతి సందర్భంగా ఇటువంటి పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. కోనేరు హంపి, విశ్వనాద్ ఆనంద్ వంటి చాంపియన్స్ కూడా ప్రారంభంలో ఇటువంటి పోటీలలో పాల్గొని అనుభవం గడిచిన వారే అని గుర్తు చేశారు. ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ శ్యామల రాణి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అంటే తెలుగ ప్రజలకు ప్రియమైన పండుగ అన్నారు. అటువంటి పండుగ సందర్భంగా కొందరు పేకాట, కోడిపందాలు, వంటి జూదం క్రీడలు నిర్వహిస్తున్నారని, దానితో యువత మత్తు మత్తుపదార్థాల వైపు మరలుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షులు ఠాగూర్ రాజా, సిఐటియు నాయకులు పి కిషోర్, చెస్ చీఫ్ ఆర్బిటర్ కృష్ణ కుమారి, కోచ్ డి లక్ష్మణరావు, హైమా తదితరులు మాట్లాడారు. సభ అనంతరం గెలుపొందిన విజేతలకు మెమొంటు సర్టిఫికెట్ మరియు నగదు బహుమతులు ప్రధాన ఉత్సవం చేశారు. చెస్ పోటీలు విజేతలు వీరే డివైఎఫ్ఐ సంక్రాంతి జిల్లా ఓపెన్ చెస్ టోర్నమెంట్లో టాప్ మొదటిఐదు బహుమతులలో జిల్లా ఓపెన్ చెస్ టోర్నమెంట్ ఛాంపియన్ గా సూర్యనారాయణ గెలుపొందగా,తరువాతి స్థానాలలో సోనాలి శ్రీమణి కార్తిక, షణ్ముఖ సాయి, సిహెచ్ వివేక్, పి.సుచిత్ర గెలుపొందారు.

# నరసాపురంలో అవినీతి పాలనకు భోగితో విముక్తి కలగాలి

## మాజీ ఎమ్మెల్యే బండారు



**నరసాపురం, మేజర్‌న్యూస్ :** నరసాపురం లో మోసగాళ్ల పాలనకు చరమగీతం పాడాలని మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు అన్నారు. ఎమ్మెల్యే ప్రచురించిన అభివృద్ధి పనుల శంకుస్థాపన పత్రాలను ఆదివారం భోగి పండుగ సందర్భంగా భోగి మంటల్లో వేసి నిరసన తెలిపారు. ముందుగా తెలుగు ప్రజలకు భోగి శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాష్ట్రంలో అవినీతి పాలన పోవాలని అన్నారు.

వచ్చే భోగి నాటికి ప్రజల సుభిక్షమైన పాలన కొనసాగుతాదని అన్నారు. రాష్ట్రంలో దుర్మార్గపు పాలనకు భోగి మంటల్లో ద్వారా స్వస్తి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఎమ్మెల్యే కు తను ఎంత దాచుకోవాలన్నా యావ తప్ప నన్ను నమ్మి గెలిపించిన ప్రజలకు ఏమైనా చెయ్యాలన్న కలలో కూడా రాదని అన్నారు. మన ప్రాంతంలో పుట్టి పెరిగిన వ్యక్తి కి కన్న భూమి మీద ప్రేమ వుంటుంది కానీ నాన్ లోకల్ నాయకులకు అధివృద్ధి చెయ్యాలన్నా ఆలోచనే ఉండదని ఆయన అన్నారు. వేల కోట్ల రూపాయల పనులు అంటూ ఇంటింటికీ పంచిపెట్టే పేపర్లు కు మాత్రమే నరసాపురం అభివృద్ధి పరిమీతమైపోయిందని బండారు మాధవ నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# 19న అంబేద్కరు స్మృతివనం, 125 అడుగుల విగ్రహావిష్కరణ

## – రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్



**భీమవరం,మేజర్ న్యూస్ :** దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా విజయవాడ స్వరాజ్య మైదానంలో డాక్టరు బాబాసాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఈనెల 19వ తేదీన ఆవిష్కరించనున్నారని రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాదు అన్నారు. స్థానిక పురపాలక సంఘం కౌన్సిల్ సమావేశ మందిరంలో ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ 200 ఎకరాల విస్తీర్ణంలో సుమారు రూ 400 కోట్లతో విజయవాడ స్వరాజ్య మైదానంలో నిర్మించిన 125 అడుగుల డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఈ నెల 19 తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించనున్నట్లు తెలిపారు. అంబేద్కర్ విగ్రహాన్ని ఈక్వాలిటీ ఆఫ్ లిబర్టీగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిందన్నారు.బడుగు, బలహీన వర్గాలవారు అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. విజయవాడకే సెంటరాఫ్ అట్రాక్షన్ గా నిలిచే అంబేద్కర్ విగ్రహం ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి ప్రతి ఒక్కరు కుల,మత,పార్టీలకు ఆతీతంగా స్వచ్ఛందంగా తరలిరావాలని విక్టర్ ప్రసాద్ పిలుపునిచ్చారు.అంబేద్కర్ భావజాలంతో పరిపాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి అందరివాడైన అంబేద్కర్ స్మృతివనాన్ని అన్ని సదుపాయాలతో ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు.

ప్రతి ఒక్కరిని ఆకర్షించేలా అంబేద్కర్ జీవిత చరిత్ర తెలిపే మ్యూజియం, మిని థియేటర్, కన్వెన్షన్ సెంటర్, స్కై లైటింగ్, ఫౌంటెన్లు, లైబ్రరీ వంటి వాటితో అన్ని హంగులతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారన్నారు. మూడు వేల మంది కూర్చునే మల్టీపర్పస్ కన్వెన్షన్ హాలు 2000 మంది కూర్చునే ఓపెన్ థియేటర్, పదివేల పుస్తకాలతో కూడిన లైబ్రరీ, అంబేద్కర్ చరిత్రను భావితరాలకు తెలియజేసే విధంగా ఒక అద్భుత మైన గొప్ప కళాఖండాన్ని తీర్చిదిద్దడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ కె. శ్రీనివాసులు రాజు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కె.శోభారాణి, తహశీల్దారు వై.రవి కుమార్, జిల్లా విజిలెన్స్ మానిటరీ కమిటీ మెంబర్లు చవ్వాకుల భరత్, పొన్నమండ బాల కృష్ణ, నాయకులు కోనా జోసఫ్, తాళ్ళూరు మధు, కెప్టెన్ ఎ.వీరయ్య, బిరుదుగడ్డ రమేష్, బందేలప్రమీల, కె స్టాలిన్ రాజు, ఈది రవికుమార్, తదితర నాయకులు, నాయకామణులు, తదితరులు పాల్గొన్నారు.

# తెల్లం బాలరాజు యూత్ మెగా టోర్నమెంట్‌లో జీలుగుమిల్లి విజేత...



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** శాసనసభ్యులు తెల్లం బాలరాజు యూత్ ఆధ్వర్యంలో పోలవరంనియోజకవర్గ లెవెల్ లో నిర్వహించిన టిబిఆర్ క్రికెట్ టోర్నమెంటులో జీలుగుమిల్లి టీం విజేతగా నిలిచింది. ఆదివారం నిర్వహించిన ఫైనల్ మ్యాచ్‌లో జీలుగుమిల్లి తాడువాయి టీములు తలపడగా జీలుగుమిల్లి టీం4 వీకెట్స్ తేడాతో విజయం సాధించినట్లు టీం సభ్యులు తెలిపారు. విజయం సాధించిన టీంకు సొసైటీ అధ్యక్షులు బోద శ్రీనివాస్ రెడ్డి కప్ ను అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ శాసనసభ్యులు తెల్లం బాలరాజు యూత్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా సంక్రాంతికి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేస్తున్నట్లు గుర్తు చేశారు. అయితే టోర్నమెంట్ ద్వారా యువకుల ప్రతిభను వెలికి తీసేందుకు శాసనసభ్యులు బాలరాజు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. అలాగే గెలుపు ఓటములు సహజమని క్రీడల్లో పాల్గొన్న ప్రతి యువకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చందా ప్రసాద్, మండల బీసీ సెల్ నాయకులు చిట్టిబొమ్మ శ్రీనివాస్, మురళి రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బొంతు రవితేజ, కుమ్మర టోని TBR యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** యువత చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా ఉండేందుకు సంక్రాంతి పండుగ సందర్భంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం క్రీడా పోటీలు నిర్వహిస్తుందని డివైఎఫ్ఐ ఏలూరు అధ్యక్షులు పి దుర్గాప్రసాద్ అన్నారు. ఆదివారం భోగి సందర్భంగా స్థానిక చోడిదిబ్బ ప్రాంతంలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆటలు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డివైఎఫ్ఐ రాష్ట్రవ్యాప్తంగా సంక్రాంతి యువజన ఉత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. వీటి ప్రధాన ఉద్దేశం సంక్రాంతి అంటే కొంతమంది తమ స్వార్ధ ప్రయోజనాల కోసం కోడిపందాలు,జూద క్రీడలను ప్రోత్సహించి యువతను చెడుదారి పట్టే విధంగా చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు వి ఠాగూర్ రాజా, స్థానిక పెద్దలు బొత్స సింహాచలం, శేఖర్, వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ ఇంజనీర్ మోటేపల్లి చంద్రశేఖర్‌కు సత్కారం



**ఏలూరు,మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వంలో ఏలూరు పెద్ద వంతెన నుండి తూర్పువీధి గంగానమ్మ గుడి సెంటర్ వరకు రోడ్ వెడల్పు చేసి,విశాలంగా తీర్చిదిద్దిన ప్రముఖ ఇంజనీరు, కాంట్రాక్టర్ మోటేపల్లి చంద్రశేఖర్‌ను ఘనంగా సత్కరించారు.ఏలూరు కార్పోరేషన్ కార్యాలయ ఆవరణలో పట్టు కండువా జ్ఞాపికలతో జరిగిన సత్కారంలో కాపుసంక్షేమసేన జిల్లా అద్యక్షులు పులి శ్రీరాములు,నగర అద్యక్షులు వాసా రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి తన్నీరు బుజ్జి,జాయింట్ సెక్రటరీ కొప్పిశెట్టి వేణు గోపాల్, నగర కార్యదర్శులు వంగల శివ, గొడవర్తి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నివాసిత ప్రాంతాలను పరిశుభ్రతగా ఉంచే పారిశుధ్య కార్మికుడే ప్రథమ వైద్యుడు..





**దేశ రక్షణకు సైనికులు సేవలు ఎంత ముఖ్యమో..**
**ప్రజల ఆరోగ్య పరిరక్షణలో పారిశుధ్య కార్మికుల పాత్ర అంతే ముఖ్యం**
**జగనన్న ప్రభుత్వం ఆశ్రిత పక్షపాతం,అవినీతికి తావు లేకుండా**
**ప్రజా సంక్షేమ పథకాలను పారదర్శకముగా అందిస్తున్నాం.**
**ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ**
**రాజమండ్రి రూరల్ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తా..**
**ఒక సేవకునిగా మొదటి శ్రేణిలో ఉన్న పారిశుధ్య కార్మికుల**
**పాద పూజ దైవముగా భావిస్తున్నా..**
**పారిశుధ్య కార్మికులకు పూలతో పాద పూజ చేసి**
**దృశ్యాలువాతో ఘనంగా సత్కారం**
**.. మంత్రి వేణుగోపాలకృష్ణ**

**ధవలేశ్వరం,మేజర్న్యూస్ :**నగరాల్లో, గ్రామాల్లో ఉన్న చెత్తను తొలగించి శుభ్రపరిచి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడే పారిశుధ్య కార్మికులు ప్రథమ వైద్యులని , వారిని గౌరవించుకోవడం మన బాధ్యత అని జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ సంక్షేమం సమాచార పౌర సంబంధాలు సినిమా ఆటోగ్రాఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణు గోపాలకృష్ణ అన్నారు.ఆదివారం ఉదయం"స్వచ్ఛ భోగి" కార్యక్రమంలో భాగంగా రాజమండ్రి రూరల్ నియోజక వర్గంలో వేడుకగా ధవళేశ్వరం జక్కంపూడి కళ్యాణ మండపం ఆవరణలోనిర్వహించిన స్వచ్ఛత- బాధ్యత కార్యక్రమంలో మంత్రి వేణు గోపాలకృష్ణ స్థానిక నాయకులు అధికారులతో కలిసి పారిశుధ్య కార్మికుల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈసందర్భంగా మంత్రి వేణు గోపాల కృష్ణ స్థానిక నాయకులు, అధికారులు పారిశుధ్య కార్మికులుతో కలిసి భోగిమంటలను వెలిగించికార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రూరల్ నియోజకవర్గంరాజమండ్రి రూరల్ మండలం, కడియం మండలంలో గల గ్రామాల్లోని, నగరపాలక సంస్థ పరిధిలో గల వార్డుల్లోని పారిశుధ్య కార్మికులకు పూలతో పాద పూజ చేసి దృశ్యాలువాతో ఘనంగా సత్కరించారు. సందర్భంగా మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ దేశ ప్రజలు స్వేచ్ఛ గా జీవించేందుకు దేశ పరిరక్షణకు సైనికులు ఎంత ముఖ్యమో.. గ్రామాల్లో ఉన్న దుర్గందాలను తొలగించి శుభ్రపరిచి సమాజ శ్రేయస్సు, ప్రజారోగ్యాన్ని కాపాడే వీర సైనికులే పారిశుధ్య కార్మికులని వారిని గౌరవించి సన్మానించుకోవడం మన సామాజిక బాధ్యతని అన్నారు. గ్రామాలను, పట్టణాలును ఆరోగ్యకరంగా ఉంచే పారిశుధ్య కార్మికులే ప్రథమ వైద్యులని మంత్రి పేర్కొన్నారు. పండుగ రోజున అతి సామాన్యుడు కూడా సంతోషంగా చేసుకుంటారన్నారు. ప్రజల కోసం నిరంతరం సేవ చేసే పారిశుధ్య కార్మికులకు వారికి అండగా నేనున్నానంటూ వారిని గౌరవించుకుంటూ ఈరోజు"స్వచ్ఛభోగి"కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. నిరంతరం గ్రామాలను పరిశుభ్రతగా ఉంచేందుకు పనిచేసే ప్రథమ వైద్యుడా.. ప్రథమ సైనికుడా.. పారిశుధ్య కార్మికుడా.. నేను మీ సేవకున్ని మీ సమస్యలను నా సమస్యలుగా భావించి రాజమండ్రి రూరల్ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి దళారీ వ్యవస్థను రూపుమాపి, ఆశ్రిత పక్షపాతం,అవినీతికి తావు లేకుండా లేకుండా ప్రజా సంక్షేమ పథకాలను పారదర్శకముగా అర్హులైన ప్రతి ఒక్కరికి వాటి ప్రయోజనాలను అందిస్తూ దేశానికే ఆదర్శమయ్యారన్నారు. ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలకుడిగా కాకుండాఒకసేవకునిగా సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి పేదవాని ఇంటి వద్దకే అందిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారిని ఆదర్శం గా తీసుకుని నేను ఒక సేవకునిగా మొదటి శ్రేణిలో ఉన్న పారిశుధ్య కార్మికుల పాద పూజ దైవముగా భావించి చేస్తున్నానని మంత్రి అన్నారు.నిజమైన సమాజ సేవకులు పారిశుధ్య కార్మికులని, ప్రజారోగ్యమే లక్ష్యంగావారి ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా దుర్గంతపూరితమైన మలినాలను తొలగిస్తూ చేస్తున్న వారి సేవలు అమరామరం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పక్షపాతిగా, పారిశుధ్య కార్మికులకు మేలు చేసే విధంగా వారి సంక్షేమం కొరకు సిఎం జగన్ మోహన్ రెడ్డి అనేక నిర్ణయాలు తీసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీన్ బ్యూటిఫుల్ చైర్మన్ నాగేశ్వర్, జిల్లా పంచాయతీ అధికారి జే సత్యనారాయణ, కడియం ఎంపీడీవో కే రత్న కుమారి, రాజమండ్రి రూరల్ తాసిల్దార్ పి.చిన్నారావు, స్థానిక నాయకులు గిరిజాల బాబు, అధికారులు, రాజమండ్రి రూరల్ నియోజకవర్గం పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల ఆకలి కేకలతో రగిలిన భోగి మంటలు

**భోగిమంటలలో ఎస్మా ప్రతుల ధగ్నం**
**జీతాలు పెంచేదాకా సమ్మె విరమించేదిలేదు**
**- రాష్ట్ర అధ్యక్షురాలు బేబిరాణి**



**కాకినాడ,మేజర్న్యూస్ :** అంగన్వాడి సమ్మె 34వ రోజుకు చేరింది. క్రిస్మస్, నూతన సంవత్సరం సమ్మె శిబిరంలోనే జరుపుకున్నామని, కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాల్సిన భోగి పండుగను కూడా జగన్ ప్రభుత్వ మొండి వైఖరి కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా లక్షమంది అంగన్వాడీల ఆకలి మంటలతోనే జరుపుకుంటున్నామని ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జి.బేబిరాణి ఆవేదన వ్యక్తం చేశారు. కాకినాడ సమ్మె శిబిరం వద్ద ఏర్పాటుచేసిన భోగిమంటలలో ఎస్మా ప్రతులను ధగ్నం చేశారు. సమ్మె డిమాండ్లతో వేసిన సంక్రాంతి ముగ్గులు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా బేబీరాణి మాట్లాడుతూ, ఇప్పటివరకు ప్రభుత్వంతో ఆరు దఫాలు చర్చలు జరిగిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ ఒకసారి మాత్రమే చర్చలలో పాల్గొన్నారని, రాష్ట్రవ్యాప్తంగా లక్ష మంది అంగన్వాడీలు పెరిగిన ధరలు కనుగుణంగా వేతనాలు పెంచమని 34 రోజులుగా సమ్మె చేస్తుంటే జగన్ ప్రభుత్వం మేకపోతు గంభీర్యాన్ని ప్రదర్శిస్తూ సమస్యను పరిష్కరించకుండా సాగదీస్తుందని విమర్శించారు. వేతనాలు పెంచేదాకా సమ్మెను విరమించే ప్రసక్తే లేదని తెలియజేశారు. అంగన్వాడి సమ్మెకు మద్దతుగా రాష్ట్రంలో ఉన్న మేధావివర్గం కూడా కదులుతుందని తెలియజేశారు. ఇప్పటివరకు ప్రభుత్వంతో జరిగిన చర్చల సారాంశాన్ని సభ్యులకు వివరించారు. అనంతరం శిబిరానికి ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చక్రవర్తి మాట్లాడుతూ అంగన్వాడిలు చాలా పట్టుదలతో చేస్తున్న సమ్మె అనేక ఉద్యోగ, కార్మిక సంఘాలకు స్పూర్తిగా నిలుస్తుందని, యుటిఎఫ్ తరపున మీరు చేసేటువంటి పోరాటంలో పండగ సెలవుల అనంతరం రిలే దీక్షలో మేముకుడా పాల్గొంటామని తెలియజేశారు. జగన్ ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు 18వేల కోట్ల రూపాయల బకాయిలు చెల్లించాల్సి ఉందని, ఉద్యోగుల, కార్మికుల సమస్యలు పరిష్కారంచడంలో జగన్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఇదే పట్టుదలతో వేతనాలు పెంచుకునేంతవరకు సమ్మెను కొనసాగించాలని అంగన్వాడీలకు పిలుపునిచ్చారు.ఈరోజు సమ్మె శిబిరంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్సులు దువ్వ శేషాబాబ్జి, చెక్కల రాజ్ కుమార్, జిల్లా కోశాధికారి మలకా రమణ, ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్సులు నర్ల ఈశ్వరి, చంద్రమళ్ల పద్మ, సిఐటియు సీనియర్ నాయకులు మెస్సిశెట్టి వెంకటరమణ, కాకినాడ అర్బన్, రూరల్ అంగన్వాడీ నాయకులు రామా, వీరవేణి, మున్నీ, చామంతి, విజయ, శ్రీదేవి, అర్బన్, రూరల్ అంగన్వాడీలు సమ్మె సిబిరంలో కూర్చున్నారు.

## భోగిమంటల్లో జీవో నెంబర్ రెండును దగ్ధం చేసిన అంగన్వాడీలు



**పెరవలి, మేజర్ న్యూస్ :** మండలంలోని అంగన్వాడీలు తమ 34వ రోజు సమ్మెలో భాగంగా జనవరి 14వ తేదీ ఆదివారం పెరవలి మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద గల సమ్మె శిబిరంలో భోగిమంట వేసి ఆ భోగిమంటలో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తెచ్చిన ఎస్మాకు సంబంధించిన జీవో నెంబర్ 2 ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ నాయకులు మాట్లాడుతూ తమ అంగన్వాడీలను ఈ ప్రభుత్వం బాధపెట్టినట్టుగా మరే ప్రభుత్వం బాధ పెట్టలేదని మనందరికీ ముఖ్యమైన పండుగలు అయిన క్రిస్మస్ జనవరి ఫస్ట్ సంక్రాంతి పండుగలను చేసుకోనివ్వకుండా ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించకుండా తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశమంత సంక్రాంతి పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకుంటుంటే తాము మాత్రం పిల్లాపాపలను కుటుంబాలను వదిలేసి సమ్మె శిబిరాల్లో పోరాడవలసి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జువ్వల రాంబాబు అంగన్వాడి పెరవలి సెక్టార్ కార్యదర్శి కృష్ణవేణి నాగవేణి రామలక్ష్మి దుర్గ రాణి విశాలి సత్తార్ బి విజయ దుర్గాలక్ష్మీ కన్యాకుమారి శాంతికుమారి జ్యోతి పుణ్యవతి పెరవలి మండలానికి చెందిన అంగన్వాడీలు కార్మికులు అందరూ పాల్గొన్నారు.

## అన్నవరప్పాడు వెంకన్న సన్నిధిలో గోదాదేవి కళ్యాణం



పెరవలి, మేజర్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం అన్నవరప్పాడు గ్రామంలో 16వ నెంబరు జాతీయ రహదారి ప్రక్కన వేంచేసి ఉన్న శ్రీ అలిమేలుమంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో జనవరి 14వ తేదీ ఆదివారం భోగి పర్వదినం సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో మొట్టమొదటిసారిగా 60 మంది వివాహార్దులచే గోదాదేవి కళ్యాణం నిర్వహించడం జరిగింది. ఈ కళ్యాణంలో పాల్గొనే భక్తులకు ఏ విధమైన రుసుము లేకుండా పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి మీసాల రాధాకృష్ణ తెలియజేశారు. వివాహ విఘ్నాలు తొలగాలనే సంకల్పంతో ఈ కళ్యాణం జరిపించినందున అన్నవరప్పాడు పరిసర గ్రామాలకు చెందిన వివాహం కానటువంటి భక్తులు తొలిసారిగా జరిగిన ఈ గోదాదేవి కల్యాణంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఆలయ ఈవో మీసాల రాధాకృష్ణ సిబ్బంది జగన్ పులపర్తి బాబీ ల ఆధ్వర్యంలో భక్తులకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా చూసుకున్నారు. భోగి సందర్భంగా వేకువ జామునే భక్తులు తెచ్చిన బోగి పిడకలతో స్వామివారి ఆలయం ముందు భారీ భోగిమంటను వేశారు. ఈ కార్యక్రమంలో అన్నవరప్పాడు గ్రామస్తులు భక్తులు గ్రామ పెద్దలు పరిసర గ్రామాలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జనసేన ఆధ్వర్యంలో ముక్కామల గ్రామంలో ముగ్గుల పోటీలు



**పెరవలి, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన లిమన ఊరు మన ఆటలి కార్యక్రమంలో భాగంగా తెదేపా జనసేన ఉమ్మడి మేనిఫెస్టోలో భాగంగా నిడదవోలు నియోజకవర్గ జనసేన సమన్వయకర్త బోగవల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం ముక్కామల గ్రామంలో జనవరి 14వ తేదీ ఆదివారం సంక్రాంతి రంగవల్లుల ముగ్గుల పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా ముక్కామల జనసేన నాయకులు మాట్లాడుతూ జనసేన పార్టీ మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. జనసేన పెరవలి మండలం అధ్యక్షుడు పిప్పర రవి మాట్లాడుతూ పెరవలి మండలంలో ప్రతి గ్రామంలోనూ జనసైనికులు సంక్రాంతి సందర్భంగా జూధాలకు వ్యతిరేకంగా సాంస్కృతిక కార్యక్రమాలు ముగ్గుల పోటీలు పెడుతున్నారని ఇది చాలా సంతోషకరమన్నారు. నిడదవోలు నియోజకవర్గ ఇన్చార్జ్ బోగవల్లి ప్రసాద్ నాయకత్వంలో నియోజకవర్గంలో జనసేన బలోపేతం అవుతుందని అన్నారు. టిడిపి జనసేన సమన్వయకర్త పాల వీరాస్వామి మాట్లాడుతూ బీసీలందరూ రాజకీయంగా ఎదగాలంటే జనసేన టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు జనసేన సంక్రాంతి సంబరాల్లో ముక్కామల తెదేపాశ్రేణులు ముక్కామల మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణీతలు గా జనసేన ఎంపీటీసీలు మల్లేశ్వరం ఎంపీటీసీ కోటిపల్లి దేవికారాణి అన్నవరప్పాడు ఎంపీటీసీ ఆకుల అనంతలక్ష్మి కానూరు ఎంపిటిసి కోలా పార్వతి విశ్రాంత డ్రాయింగ్ మాస్టర్ వి ఎస్ ప్రకాష్ తెదేపా ఖండవల్లి ఎంపిటిసి వనచర్ల దివ్య లు వ్యవహరించి విజేతలను నిర్ణయించారు. ప్రథమ బహుమతి ద్వితీయ బహుమతి తృతీయ బహుమతులుగా గ్రైండర్ మిక్సీ లు బహుమతులుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పెరవలి మండల అధ్యక్షులు పిప్పర రవి జనసేన నాయకులు కోటిపల్లి మురళీకృష్ణ మేడిచర్ల శివ కోలా సితయ్య నాయుడుముక్కామల జనసేన నాయకులు రేలంగి రాజేష్ గౌడ్ గండేపల్లి హనుమంతరావు చిట్టీడి త్రిమూర్తులు కొత్తపల్లి సత్యనారాయణ కనికినీడి ప్రసాద్ మారిశెట్టి దుర్గారావు జాలాది నాగరాజు జన సైనికులు వీర మహిళలు తెదేపా మండల పార్టీ అధ్యక్షులు అతికాల కృష్ణమ్మ ముక్కామల తెదేపా నాయకులు నల్ల సురేంద్ర అక్కిన గంగాధర్ రావు వేంద్ర వెంకట్రామూర్తి నందిగం శ్రీనివాస్ చిన్నంశెట్టి శ్రీనివాస్ నరుకుల నాగరాజు ఉమ్మడి రాముడు ముక్కామల ఉప సర్పంచ్ కాల్దాసి వీరేష్ బాబు తెదేపా కార్యకర్తలు జనసేన కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# శ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానంలో మన సంస్కృతి - మన పండుగ

**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానంలో మన సంస్కృతి - మన పండుగలో భాగంగా ఆదివారం ఉదయం భోగి రోజున దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ సిహెచ్.రామ మోహనరావు ఆధ్వర్యంలో ఆలయం నందు రంగవల్లులు, పుష్పాలరంకరణ, దేవతామూర్తుల బొమ్మలతో అలంకరణ చేయడం జరిగింది. సాంప్రదాయం ప్రకారం ఉదయం 5.00 గంటలకు భోగిమంటలు వేసి, అనంతరం చిన్నపిల్లలకు భోగి పళ్ళు వేసి, వేదపండితులచే ఆశీర్వాదములు, తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తులకు ఉచితంగా పులిహోర ప్రసాదం పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది కె.వి.డి.ప్రసాద్, వరహాలు, క్రాంతివీర్, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.



# భోగి మంటల్లో జీవో ప్రతులు ఆహుతి







కాకినాడ,మేజర్‌న్యూస్ : సంక్రాంతి పండుగ సందర్భంగా కాకినాడ సిటీ ప్రజలకు జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ శుభాకాంక్షలు తెలియచేశారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆలోచనలతో కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ సూచనల మేరకు ప్రజలను పట్టి పీడించేలా ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పేద ప్రజలపై చెత్త పన్ను వేసి, ఆస్థి పన్నులు పెంచి, వాహనాలపై దారుణంగా గ్రీన్ ట్యాక్స్ వేసి, కరెంటు చార్జీలు పెంచుతూ ఇలా జారీచేసిన జి.ఓ.లని మన నాయకులు పవన్ కళ్యాణ్ మరియు నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న విధంగా భోగి మంటల్లో ఆహుతి చేసి, రాబోయే ఉగాదికి వీటిని సరిదిద్దేందుకు జనసేన తెలుగుదేశం పార్టీల కొత్త ప్రభుత్వానికి మద్దతు తెలుపుదామన్న ముత్తా శశిధర్ పిలుపుతో నేడు కాకినాడ సిటిలో 44 వ డివిజనులో అగ్రహారం సతీష్ వారి మిత్రబృందం మెహర్‌నగర్ ప్రాంతంలోను, 12వ వార్డు సంజయ్ నగర్ ప్రాంతంలో సాయం సాయికుమార్ మరియు వారి మిత్రబృందం, కొత్త కాకినాడ ప్రాంతంలో సతీష్ కుమార్ ఆధ్వర్యంలోను, 41వ డివిజనులో సత్యకుమార్ ఆధ్వర్యంలో ఒంటిమామిడి జంక్షన్లోను, గాంధీనగర్ ప్రాంతంలో కోటేశ్వరరావు ఆధ్వర్యంలోను, రామక్రిష్ణారావుపేటలో జాడా రాజు ఆధ్వర్యంలోను, గుడారిగుంట ప్రాంతంలో టి.వి.వి. సత్యన్నారాయణ అధ్వర్యంలోను ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ శ్రేణులు హలో ఏ.పి.... బై బై వై.సి.పి. అని నినాదాలు ఇస్తూ తమ నిరసనని ప్రకటించారు. ఈ కార్యక్రమాలలో వాశిరెడ్డి సత్యకుమార్, ఎం.టి. బ్రహ్మాజీరావు, ఎస్. రమణ, టి.రాజా, ఎం. దుర్గాప్రసాద్, టి.వి. రమణమూర్తి, టి. సత్యనారాయణ, తుమ్మలపల్లి సీతారాం, రావిపాటి వెంకటేశ్వరరావు, తోరం చిరంజీవి, తుమ్మలపల్లి వీరభద్రరావు, గంధం నాగబాబు, శెట్టి జోగిరాజు, తుమ్మలపల్లి వీర అరుణ్ శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# పూలే విగ్రహం పేరుతో రాజకీయాలు తగవు

## పెట్టిన విగ్రహాలకు దండలు వేసి గౌరవించడం నేర్చుకోండి
## జాతీయ నాయకులను అవమానించకండి
## ఆక్రమణదారులకు వైయస్సార్సీపీ నేతల హితవు




**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల వద్ద పూలే విగ్రహాన్ని తరలించేస్తున్నారంటూ వాస్తవ విరుద్ధంగా తప్పుడు ప్రకటనలు చేయడం సరి కాదని వైఎస్సార్సీపీ బీసీ నేతలు మండిపడ్డారు. దీని వెనక సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి ఉన్నారంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో కాకినాడ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు అల్లి రాజబాబు, నగర బీసీ సెల్ అధ్యక్షుడు పేర్ల రజిని కుమార్, యాదవ సంఘం అధ్యక్షుడు మన్నే నాగేశ్వరరావు, మత్స్యకారనాయకులు చక్రవర్తి తదితర నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ జిపిటి ప్రహరీని అనుకుని గతంలోనే నిర్మించిన పూలే విగ్రహం పక్కన డ్రైనేజీని మూసివేసి, డ్రెయిన్ కప్పెట్టి కొంతమంది వ్యక్తులు ఎటువంటి అనుమతులు లేకుండా మరో దిమ్మ కట్టి రోడ్డు మార్జిన్‌పై ఫన్సింగ్ వేస్తున్నారన్నారు. విషయాన్ని గమనించిన ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపల్ నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులకు ఫిర్యాదు చేశారన్నారు. ఆ ఫిర్యాదు ఆధారంగా పూలే విగ్రహం పక్కన డ్రైనేజీని ఆక్రమించి చేస్తున్న అక్రమ నిర్మాణాన్ని టౌన్ ప్లానింగ్ సిబ్బంది తొలగించారన్నారు. దీనిపై టౌన్ ప్లానింగ్ అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు కూడా నమోదు చేశారని చెప్పారు. జరిగిన ఈ వాస్తవాన్ని పక్కన పెట్టి పూలే విగ్రహాన్నితరలించేస్తున్నారని, దాని వెనుక ఎమ్మెల్యే ద్వారంపూడి ఉన్నారంటూ తప్పుడు ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. విగ్రహాలను అడ్డుపెట్టుకొని స్థలాలను కబ్జా చేయడం కాదని, ఉన్న విగ్రహాలకు ముందుగా దండలు వేసి జాతీయ నాయకులను గౌరవించాలని హితవు పలికారు. విగ్రహాలు పెట్టి కనీసం దండలుకూడా వేయకపోవడం జాతీయ నాయకులను అవమానించడమేనన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో శాంతి నివాస్ వద్ద పూలే విగ్రహం ఏర్పాటు లో సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి చేసిన కృషిని ఓసారి జప్తికి తెచ్చుకోవాలని హితవు పలికారు. విగ్రహాన్ని అక్కడి నుంచి తరలించే ప్రయత్నం జరగకపోయినా తరలించే స్తున్నారంటూ దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

# వైభవంగా గోదా రంగనాధుల కళ్యాణం



**కాజులూరు,మేజర్‌న్యూస్ :** గోధా రంగనాధుల కళ్యాణ మహోత్సవం మండలంలోని కోలంక గ్రామంలో ఆర్యవైశ్య సంఘం వారిచే వైభవంగా నిర్వహించారు. ఆదివారం కేశవ స్వామీ ఆలయ ప్రాంగణంలో ఆలయ అర్చకులు వింజరపు సత్యనారాయణా చార్యులు, సుదర్శనం పవన్ కుమార్ అధ్వర్యంలో వరదా సోమేశ్వర వరుణ్ హన్సిక దంపతులచే నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వరదా శేషారావు మాట్లాడుతూ లోక కళ్యాణర్థం గ్రామ సౌభాగ్యం కొరకు ప్రతీ సంవత్సరం భోగి పండగ రోజున ఈ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్ద ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమం లో కోటికలపూడి వెంకటరావు, వరదా వెంకట నాగేశ్వర రావు దంపతులు, పుట్టా రాము, కుసుమంచి నూకరాజు పుట్టా లావణ్య కనుమూరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


సూర్య వార్షికోత్సవం
మరియు సంక్రాంతి
శుభాకాంక్షలతో...
Best Compliments From
SIRI INSTITUTE
FOR
MENTALLY
HANDECAPPED
D.GOPI DEVI
FOUNDER & DIRECTOR
18-1-44,
OPP.BADELAMMA CHERUVU
SAMALKOTA - 533440, KAKINADA DIST (AP)

సూర్య వార్షికోత్సవం మరియు
సంక్రాంతి శుభాకాంక్షలతో...
Best Compliments From
SRI VIGYAN
English Medium School
NURSERY TO
10th CLASS
IIT - JEE
FOUNDATION
CENTER
SAMALKOT,
Kakinada District,
A.P
9701171718



సూర్య వార్షికోత్సవం మరియు
సంక్రాంతి శుభాకాంక్షలతో...
శ్రీ స్వామి అయ్యప్ప ట్రేడర్స్
టైల్స్ షాపు
VITRIFIED CERAMICS SANITARY
ప్రొ॥ చల్లా బుజ్జి
కెనాల్ రోడ్డు, హుస్సేన్‌పురం
సామర్లకోట మండలం, కాకినాడ జిల్లా
సెల్: 9959850145

సంక్రాంతి మరియు సూర్య 17వ వార్షికోత్సవ
శుభాకాంక్షలతో...



గవరసాన సూరిబాబు
జెడ్పీటీసీ,
పెద్దాపురం మండలం




నల్లల సూర్యావతి గోవిందు
ఎంపిటిసి మరియు వైసిపి నాయకులు
కట్టమూరు, పెద్దాపురం మండలం

వాసిరెడ్డి శ్రీనివాసరావు
వైసిపి నాయకులు
చదలాడ,
పెద్దాపురం మండలం

కె.జగదీష్
మండల జెఇ (ఇన్‌చార్జి)
పెద్దాపురం మండలం

వి.యస్.వి. పద్మశ్రీ
13వ సచివాలయ అడ్మిన్
పెద్దాపురం పురపాలక సంఘం



నూతన సంవత్సర మరియు
సంక్రాంతి శుభాకాంక్షలు
2024
విద్యార్థినీ, విద్యార్థులకు, వారి
తల్లిదండ్రులకు, మిత్రులకు మరియు
శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర
మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
SREE ARKA
ENGLISH MEDIUM SCHOOL
Igniting Minds, Inspiring Lives..

| OUR PHASES | NURSERY - KG | GRADE: I - V | GRADE: VI - X |
|---|---|---|---|
| | ALPHABETZ GROUP | POLYMATH GROUP | SPACE GROUP |
| | (The Beginners) | (The Aspirants) | (The Competitors) |

THE IIT - FOUNDATION PROGRAMME (SPACE PROGRAMME)
1) The IIT Foundation SPACE Program caters to students in grades 6th to 10th, accommodating both CBSE and State Board curriculum (2) The IIT Foundation SPACE Program is inclusive not only to those interested in engineering or medicine but also for students aspiring to excel in diverse fields. (3) Additionally, it enhances student's reasoning and aptitude skills.
SREE ARKA E.M. SCHOOL
Kamakhya Township, Sudha Colony Road, G Ragampet (V), Peddapuram (M), Kakinada Dist. 533437
Ph : 08852-294233, 8977 429 111 / 333, 94409 55199. E-mail : sreearkapdp@gmail.com

సూర్యవార్షికోత్సవం
మరియు సంక్రాంతి శుభాకాంక్షలతో...
శ్రీ నీలిమా
లంచ్ హోమ్
బ్రహ్మణ మీల్స్ - జ్యూస్
ప్రొ॥ అమలకంటి శ్రీనివాసరావు
స్టేషన్ సెంటర్, సామర్లకోట

సూర్య వార్షికోత్సవం మరియు సంక్రాంతి శుభాకాంక్షలతో...
SSC ఫలితాలలో ప్రతిభ విజయకేతనం



U.అశోక్ కుమార్
H.T NO: 2307110743
MARKS
594/600
PRATIBHA
VIDYA NIKETAN
IIT - NEET CONCEPT SCHOOL
LKG - 10th CLASS





SAMALKOTA & PEDDAPURAM
KAKINADA DISTRICT - AP
8500005027